విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర - రావులపాలెం : ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రావులపాలెం పట్టణంలోని కోనసీమ ముఖ ద్వారం వద్ద అఖిల భారత విద్యార్థి సమాఖ్య మాజీ నాయకులు కే రామకృష్ణ, వి శ్యామ్, జే ఏసురాజు, రామిరెడ్డిలు విద్యార్థుల బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారభించారు.

అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పైన ఏఐఎస్ఎఫ్ చేస్తున్న పోరాటాలను విద్యార్థులకు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థులకు చిన్న వయసు నుండే మతోన్మాద భావజాలం మెదడులోకి ఎక్కించి ఈ దేశాన్ని మతోన్మాదం వైపు నడిపించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ నేడు దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఎఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం స్ఫూర్తితో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో హాస్టల్ విద్యార్థుల సమస్యల పైన పట్టించుకోని ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఉద్యమాలు నిర్వహిస్తామని, మెడికల్ విద్యార్థులకు రిజర్వేషన్లు అమలు చేయకుండా సీట్లను అమ్ముకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 107,108 జీవోలను రద్దు చేసేంత వరకు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. బైక్ ర్యాలీ రావులపాలెం నుండి మండపేట వరకు కొనసాగింది. బైక్ ర్యాలీ లో జిల్లా కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి వెంకట్, కార్యవర్గ సభ్యులు సాయి, సురేష్, రమణ, నూకన్న, శరత్, శ్యామ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

బీసీలను అణగదొక్కాలని చూస్తే గుణపాఠం చెబుతాం

విశాలాంధ్ర - మామిడికుదురు : టిడిపిలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులపై అగ్రవర్ణ నేతలు చిన్నచూపు చూస్తున్నారని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ మండల బీసీ సెల్ సమావేశం పేర్కొంది. మామిడికుదురు బీసీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం మండల బిసి సెల్ అధ్యక్షులు కడలి నూక రాజు అధ్యక్షతన

జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ ఇటీవలే మొగలి కుదురు గ్రామంలో జరిగిన దేవాంగ సాధికారిక విస్తృత స్థాయి సమావేశంలో బీసీ నాయకులపై ఉద్దేశపూర్వకంగానే చిన్నచూపు చూసారని ఆరోపించారు. ఆ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ నామన రాంబాబు వ్యవహరించిన తీరుపై వివాదం చెలరేగుతోంది. మండల శాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ పట్ల సభా గౌరవం పాటించలేదని, ప్రొటోకాల్ ప్రకారం ఫ్లెక్సీలో ఫోటో ప్రచురించలేదు అని, శ్రీనివాస్‌ని కాదని పక్క మండలానికి చెందిన మరో వ్యక్తి చేత సభాధ్యక్షత వహించమని నామన రాంబాబు ప్రకటించడం పట్ల బీసీ సెల్ సమావేశం తీవ్రంగా ఖండించింది. తమను అణగదొక్కాలని చూస్తున్న వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ బీసీ నాయకులు నయినాల సత్యనారాయణ, మల్లాడి విష్ణు, కోలా రాంబాబు,కంచి విశ్వనాధం, కుడుపూడి సురేష్, పాటి గోవిందు, బొక్కా చిన్నా, రాయుడు శ్రీను, గుబ్బల నరసింహ శెట్టి, పెదసింగు లక్ష్మి నరసింహ స్వామి, మామిడిశెట్టి రాంబాబు, బొక్కా శ్రీను, అప్పారి వెంకటేశ్వర రావు, రాయుడు ఆనందరావు, మొల్లేటి శ్రీను, గుబ్బల శ్రీనివాస్, దూనబోయిన రాము, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో ఆరు సార్లు బిల్లుల మోత

విశాలాంధ్ర - మండపేట : సామాన్యుడు కుటుంబాన్ని ఈదడానికి అష్టకష్టాలు పడుతున్న పరిస్థితుల్లో మరోపక్క మూలిగే నక్క మీద తాటిపండు పడిన చందాన కరెంటు బిల్లులు మోత మీద మోత మోగిస్తున్నాయని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రభుత్వంపై మండి పడ్డారు. టీడీపీ కార్యాలయంలో ఆయన మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ వుంగరాల రాంబాబు తదితర టీడీపీ

నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. కరెంటు బిల్లులు గత కొన్ని నెలలుగా ఇష్టాను సారం వస్తున్నాయన్నారు. తమ ప్రభుత్వంలో కరెంటు చార్జీలు ఏనాడూ పెంచిన పాపాన పోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం గద్దె నెక్కాక ఇప్పటికి ఆరు సార్లు పెంచి పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిందంటూ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. తక్షణం చార్జీలు సవరించి సాధారణ స్థితికి తేకపోతే రాబోయే రోజుల్లో సామాన్యుల కోపాగ్నికి గురికాక తప్పదని ఎమ్మెల్యే వేగుళ్ల ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమా వేశంలో కపిలేశ్వరపురం, మండపేట, రాయవరం మండలాల పార్టీ అధ్యక్షులు ముత్యాల వెంకట్రావు, యరగతపు బాబ్జి, కొప్పిశెట్టి మాధవరావు, టీడీపీ అమలాపురం పార్లమెంటరీ అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాస్, టీఎన్టీయూసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, నాయకులు జొన్నపల్లి సూర్యారావు, సిద్దిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల భక్తులకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర - మండపేట : వైసీపీ ప్రభుత్వం గద్దెనెక్కాక తిరుమల వెళ్ళే భక్తుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిం దని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలతో పాటు, కొండ పైన ఉండే అడవి మృగాల బారి నుండి రక్షించే బాధ్యత టీటీడీ పాలక మండలిదేనని ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. తిరుపతి కొండపైన ఇటీవల భక్తులపై చిరుత దాడి చేసిన సంఘటనపై ఆయన స్పందిం చారు.

ప్రముఖ పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న తిరుపతి ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిందన్నారు. ఈ పుణ్యక్షేత్రానికి దేశంలోనే కాకుండా ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు శ్రీవారి దర్శనంకు వస్తారన్నారు. ఆ వచ్చే భక్తులకు ఏ ఇబ్బందులూ లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత టీటీడీ పాలక మండలిపై వుందన్నారు. ఇటీవల మెట్ల మార్గం గుండా వెళ్లే భక్తులపై చిరుతలు దాడి చేశాయన్నారు. అడవి మృగాలు జన సంచారంలోకి రాకుండా తగిన ఏర్పాట్లు చేయాల్సిన టీటీడీ బోర్డు చోద్యం చేస్తుందా అని కోన మండిపడ్డారు.

పచ్చని కోనసీమను దివిసీమగా చేస్తున్నారు

విశాలాంధ్ర - కొత్తపేట : ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగా పాడిపంటలతో, పచ్చదనంతో అలరారే కోనసీమ ప్రాంతం నేడు చెరువులతో నిండిపోయి దివిసీమను తలపిస్తోం దని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు ఆరోపించారు. కొత్తపేట మండలం అవిడి గ్రామంలో చెరువుల కారణంగా

దెబ్బతింటున్న పొలాలను సత్యానందరావు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇష్టాను రీతిన వ్యవసాయ భూములను చెరువులుగా మార్చుకోవడానికి అనుమతులు మంజూరు చేస్తూ ఈ ప్రాంతాన్ని ఎడారి చేస్తుందని చెరువులను ఆనుకుని ఉన్న పంట పొలాలు దెబ్బతిని చౌడు భూములుగా మారుతున్నాయని అన్నారు. రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని, ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి చెరువుల తవ్వకాలని అడ్డుకోవా లని, ఉన్న చెరువులని పూడ్చివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవిడి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల దీక్షకు సీపీఐ సంఘీభావం

విశాలాంధ్ర - కాకినాడ : ఉపాధ్యాయ సంఘాలు తమ డిమాండ్ల సాధనకోసం శనివారం చేపట్టిన ధర్నాకు సీపీఐ సంఘీభావం తెలిపింది. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ తదితరులు దీక్షా శిబిరం వద్ద ఉపాధ్యాయుల డిమాండ్లు నెరవేర్చాలని జీవో నెం.117 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌టియు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లు నెరవేర్చాలని, కోరారు. సిపిఎస్ రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన వాగ్దానాన్ని తుంగలో తొక్కారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న సిపిఎస్ రద్దు పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని కొన్ని రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు పోరాటాలు జరిగాయని, చాలా రాష్ట్రాలు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ని పునరుద్ధరణ చేసాయని తెలిపారు. ప్రాథమిక

పాఠశాలల్లో 3,4,5 తరగతులను ఒక కిలోమీటర్లోపు ఉన్న ఉన్నత పాఠశాలలో మ్యాపింగ్ చేసి, విద్యార్థులకు సబ్జెక్ట్ ఉపాధ్యాయులతో బోధన చెప్పిస్తామని చెప్పారని, మరి యూపీ పాఠశాలల్లో ఉన్న 3,4,5 తరగతి విద్యార్థులకు ఎస్‌జిటీలతోటే చెప్పిస్తున్నారన్నారు. రకరకాల యాప్లు అప్లోడ్ చేయిస్తున్నారని, ఉపాధ్యాయులకు ఊపిరి సలపనీయకుండా చేస్తున్నారని, ఇవన్నీ చాలవన్నట్లు పర్యవేక్షణ పేరుతో పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి క్రింది అధికారులు చేయాల్సిన పర్యవేక్షణను తానే చేస్తే, క్రిందిస్థాయి అధికారులతో పాటు ఉపాధ్యాయులను సమాజం ముందు, విద్యార్థుల ముందు కించపరుస్తూ మాట్లాడడం అత్యంత అభ్యంతరకరమన్నారు. విద్యాశాఖ జీవో 117తో విద్యావ్యవస్థ " సంక్షోభంలో పడుతుందని సంఘాలు, ఉపాధ్యాయులు చెప్పినా ప్రభుత్వం చెవికెక్కించు కోలేదన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ గణనీయంగా తగ్గుతుందని గణాంకాలు చెబుతున్నాయని, విద్యార్థికి నాణ్యమైన విద్య వచ్చే మాట ప్రక్కన పెడితే, ఉపాధ్యాయులపై కక్ష సాధించే ధోరణి, పనిచేయడం లేదనే ప్రచారం ఎక్కువగా చేస్తున్నారని అన్నారు. ఆగస్టు 12న అన్ని నూతన జిల్లా కేంద్రాల్లో 12 గంటల సామూహిక నిరసన కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చా మని, ఉపాధ్యాయులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సంఘీభావాన్ని తెలియజేయాలని కోరారు.

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర - ఆలమూరు : ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థి నాయకులు చేపట్టిన రావులపాలెం నుండి మండపేట బైక్ ర్యాలీలో భాగంగా రావులపాలెంలో మొదలై ఆలమూరు ప్రభుత్వ హాస్టల్ వద్దకు చేరుకుంది. జిల్లా కో కన్వీనర్ వెంకట్ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రవికుమార్

జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపైన ఏఐఎస్ఎఫ్ చేస్తున్న పోరాటాలను విద్యార్థులకు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం విద్యార్థులు ఆలమూరు నుండి మండపేట వరకు బైక్ ర్యాలీగా వెళ్ళారు. బైక్ ర్యాలీలో జిల్లా కన్వీనర్ రవికుమార్, కో కన్వీనర్ వెంకట్, కమిటీ సభ్యులు సాయి, సురేష్, రమణ, నూకన్న, శరత్, శ్యామ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - రాజోలు : విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలుస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు దేవ రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం రాజోలులో జరిగిన ఏఐ ఎస్ఎఫ్ 87వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని ఏఐ ఎస్ఎఫ్ జండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సమస్యల పరిష్కారానికి అగ్ర భాగాన ఉంటూ ఎన్నో సమస్యలు పరిష్కరించి విజయం సాధించింది అన్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ రంగ విద్యాసంస్థలను కాపాడాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్చార్జీలు పెంచాలని, హాస్టల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని, శాస్త్రీయమైన పద్ధతుల్లో పరీక్షలు నిర్వహించాలని, విద్యా రంగా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్‌ను మరింత బలోపేతం చేయాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాజోలు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉస్దు ప్రశాంత్, ఉదయ్ రామరాజు, ఏఐవైఎఫ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడల పోత్సాహానికి
ఈశా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - కాజులూరు : గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఈశా ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమైనవని ఏపి వాలీబాల్ అసోసియోషన్ రిఫరీ స్పోర్ట్స్ కన్వీనర్, పిఈటి అసోసియోషన్ అధ్యక్షుడు లంకా జార్జ్ అన్నారు. గొల్లపాలెం జెడ్పీ హైస్కూల్ క్రీడామైదానంలో ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ క్రీడా గ్రామోత్సవాల కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమయ్యింది. కార్యక్రమంలో బాగంగా గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక, మండల వైఎస్సార్సీపీ బిసీ సెల్ కన్వీనర్ గుబ్బల ఏసురాజు తదితరులు వాలీబాల్ ఆడి క్రీడలను ప్రారంబించారు. తొలిరోజు వాలీబాల్ పోటీలు నిర్వహించగా కాజులూరు, కరప, తాళ్లరేవు, పెదపూడి మండల గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిని అధికారులు 36 టీములుగా విభజించి పోటీలు నిర్వహించారు. ఫౌండేషన్ కాకినాడ జిల్లా సమన్వయకర్త నరాల సాగర్, సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ కాయల నరసింహమూర్తి. డిఎస్‌ఓ శ్రీనివాసరావు, స్కూల్ పెరెన్స్ కమిటీ చైర్మన్ మాత నాగరాజు, పిఈటి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ భారత దేశ గ్రంథాలయ

పితామహుడు ఎస్ఆర్ రంగనాథం జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధికి, గ్రంథాలయాల అభివృద్ధికి నిరంతరం ఆయన కృషి చేశారని అన్నారు. గ్రంథ పాలక వృత్తే దైవంగా, పనే జీవితంగా గడిపిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన 60 పుస్తకాలకు పైగా రచించడంతోపాటు రెండు వేలకు పైగా పరిశోధక వ్యాసాలు ప్రచురించారని సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా చింతపల్లి సుబ్బారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, జి కృష్ణమోహన్, శిరీష, రాజా తదితరులు పాల్గొన్నారు.

కోనసీమజిల్లాలో చంద్రబాబు పర్యటన

విశాలాంధ్ర - కొత్తపేట : మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈ నెలలో కోనసీమలో పర్యటించనున్నట్లు టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు తెలిపారు. ఈనెల 16వ తేదీన మండపేట నియోజకవర్గం, 17వ తేదీన కొత్తపేట నియోజకవర్గం, 18వ తేదీన అమలాపురం నియోజకవర్గంలో పర్యటన ఉందని దీనికి సంబంధించి వివరాలు తెలియవలసి ఉందన్నారు. ఈ పర్యటనకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

పాస్‌పోర్టు పడిపోయినది

తూర్పు గోదావరిజిల్లా, తాళ్ళపూడిమండలం, తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన శ్రీమతి వడ్డీ అల్హా, భర్త బాబురావు అను నాకు పాస్‌పోర్టు నెంబరు U1869461 కలదు. నేను మాయింటి నుండి జిరాక్స్ నిమిత్తం మోటారు సైకిల్ మీద తాళ్ళపూడి వెళ్ళు చుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రసునకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాను.

వడ్డీ అల్హా భర్త బాబురావు
డోర్ నెం :5-16/4, గంటలమ్మ గుడిపెదపేట,
తిరుగుడుమెట్ట, తాళ్ళపూడిమండలం,
తూ॥గో॥జిల్లా, సెల్ : 7075847199

ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

విశాలాంధ్ర - సామర్లకోట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి త్వరలో స్థానిక జగనన్న లే అవుట్‌లో జరిగే పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమానికి వస్తున్న నేపథ్యంలో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని,

లేఅవుట్‌లో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఇలక్కియ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్దిదారులకు అందిస్తున్న సహాయంతో తమ ఇంటి నిర్మాణాలను పూర్తిచేసుకోవాలని, నిర్మాణ దశలో ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని లబ్దిదారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సిద్ధం చేస్తున్న స్వాగత ద్వారం, పైలాన్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో జాయింట్ కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

సెర్ఫ్ సీఈవోను కలిసిన డ్వాక్రా యానిమేటర్లు

విశాలాంధ్ర - గోకవరం : గోకవరం మండలానికి శనివారం విచ్చేసిన సెర్ఫ్ సీఈవో యండి ఇంతియాజ్, స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ కె వి నాంచారయ్యను స్థానిక పంచాయతీ కార్యాలయంలో గోకవరం మండల ఏఐటీయూసీ డ్వాక్రా యానిమేటర్ల యూనియన్ వారు

మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివోఏలు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో గౌరవ వేతనం 3 వేల నుంచి పది వేలకు పెంచడం ద్వారా డ్వాక్రా యానిమేటర్లు నిశ్చింతగా ఉద్యోగం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రభుత్వ విధానాలతో డ్వాక్రా యానిమేటర్ల గౌరవం మరింత పెరిగిందన్నారు. ఏఐటియుసి జిల్లా కోశాధికారి కందికట్ల కనకరత్నకుమారి,ఏఐటియుసి మండల అధ్యక్షురాలు అల్లాడి సౌందర్య జ్యుయల్ పలు అంశాలతో కూడిన వినతులు సమర్పించారు.ముఖ్యంగా వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ అర్హత గల వారికి పదోన్నతులు కల్పించాలని,కనీస వేతనంగా రూ.25000 మంజూరు చేయాలని,పెంచిన వేతనం యానిమేటర్ల వ్యక్తిగత అకౌంట్లకు బదిలీ చేయాలని,యానిమేటర్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,జెండర్ విధానాన్ని రద్దు చేయాలని,సెర్ఫ్ నుంచి 5జి నెట్వర్క్ మొబైల్స్ ఇప్పించాలని,బకాయి పడిన వేతనాలు చెల్లింపులు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కోశాధికారి కందికట్ల కనకరత్న కుమారి, మండల అధ్యక్షురాలు అల్లాడి సౌందర్య జ్యుయల్, వైస్ ప్రెసిడెంట్ యమ్ దుర్గ,సెక్రటరీ బి మీరాబాయి జాయింట్ సెక్రెటరీ వై వసంత ,కోశాధికారి వి. కాశీ విశాలాక్షి, ఎం. లోవరాజు తదితర వివోఏలు పాల్గొన్నారు.

వ్యక్తిత్వానికి భంగం కలిగితే
రాజకీయాల్లోంచి తప్పుకుంటా

విశాలాంధ్ర - అమలాపురం : రాజకీయాల్లో తన గౌరవానికి, వ్యక్తిత్వానికి ఎలాంటి భంగం కలిగినా వెంటనే రాజకీయాల నుండి తప్పుకుంటానని రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. శనివారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి విశ్వరూప్ మాట్లాడారు. తనతో

పాటు ఇద్దరు కొడుకులు రాజకీయాల్లో వున్నారని, సీఎం పర్యటన సందర్భంగా మొత్తం ఫ్లెక్సీలు తానే వేశానని, దానికి మీడియా రాద్ధాంతం చేసిం దని, దానిని ఖండిస్తున్నానని అన్నారు. జగన్ దళిత మంత్రిని అవమానించినట్లు మీడియా ప్రచారం చేయటం దుర్మార్గమన్నారు. దానిని కూడా తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి విశ్వరూప్ అన్నారు. సమావేశంలో యువనేత పినిపే శ్రీకాంత్, జడ్పిటిసి పందిరి శ్రీహరి, చెల్లుబోయిన శ్రీను, సంసాని బులినాని తదితరులు పాల్గొన్నారు.

దాడిశెట్టి రాజాను పరామర్శించిన పొన్నాడ

విశాలాంధ్ర - ముమ్మిడివరం : మాతృ వియోగంతో బాధపడుతున్న మంత్రి దాడిశెట్టి రాజాని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు పొన్నాడ



వెంకట సతీష్ కుమార్ పరామర్శించారు. వీరి వెంట పి గన్నవరం నియోజకవర్గ వైసిపి పరిశీలకులు పి. చిట్టిరాజు, ఐ పోలవరం మండల పార్టీ కన్వీనర్ పిన్నమరాజు శీనురాజు తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు రూరల్ మండలం, వేములూరు గ్రామ కాపురస్తులు **రెడ్డి అబ్బులు** గారి కుమారుడు **రెడ్డి కిషోర్** అను నా యొక్క ఒరిజినల్ దస్తావేజును **(దస్తావేజు నెం: 1583/2019రు)** నేను బ్యాంక్ పని నిమిత్తం వేములూరు నుండి కొవ్వూరు తీసుకు వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినవి. కావున నా యొక్క ఒరిజినల్ దస్తావేజు ఎవరి కైనా దొరికినచో దయచేసి తెలియజేయగలరని మనవి చేస్తున్నాను.

రెడ్డి కిషోర్, S/o.రెడ్డి అబ్బులు
వేములూరు గ్రామం, కొవ్వూరు రూరల్
మండలం, తూ.గో జిల్లా.
సెల్: 96769 21687

ఒరిజినల్ దస్తావేజు పోయినది

తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు రూరల్ మండలం, వేములూరు గ్రామ కాపురస్తులు **రెడ్డి అబ్బులు** గారి కుమారుడు **రెడ్డి సతీష్ కుమార్** అను నా యొక్క ఒరిజినల్ దస్తావేజును **(దస్తావేజు నెం: 778/2009రు)** నా సోదరుడు బ్యాంక్ పనినిమిత్తం వేములూరు నుండి కొవ్వూరు తీసుకువెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినవి. కావున నా యొక్క ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికినచో దయచేసి తెలియ జేయగలరని మనవి చేస్తున్నాను.

రెడ్డి సతీష్ కుమార్, S/o. రెడ్డి అబ్బులు
వేములూరు గ్రామం, కొవ్వూరు రూరల్
మండలం, తూ.గో జిల్లా.
సెల్: 96769 21687

ఏటిగట్టుపై ప్రయాణం..ప్రమాదభరితం

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు నుంచి పోలవరం వెళ్ళే ఏటిగట్టు రహదారి భారీగోతులమయంగా మారడంతో వాహనదారులు అవస్థలు పడు తున్నారు. దీనికి తోడు ఈ మార్గంలో లైట్లు వెలగకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. అనేకసార్లు వాహనాలు ప్రమాదానికి గురై ప్రయాణికులు తీవ్ర గాయల

పాలవుతున్నారు. ఈ రహదారి ప్రధాన రహదారిగా మారడానికి ఈ రోడ్డుమీదకి వెళ్లే భారీ నుంచి అతి భారీ వాహనాలు రాకపోకలు కొనసాగించడమే ప్రధాన కారణం. ఈ రూట్లో పోలవరం ప్రాజెక్టుకు ఆంధ్రషుగర్స్, రాగూర్ కెమికల్స్ ఫ్యాక్టరీలతో పాటు పలు ప్రైవేట్ ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి. వీటికోసం భారీ వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. ఈ రహదారిని వెడల్పు చేయడానికి గత ప్రభుత్వాల్లో ప్రయత్నాలు జరగక అది ఆచరణకు నోచుకోలేదు. ఎదురెదురుగా భారీ వాహనాలు వస్తుండడంతో ద్విచక్ర వాహనదారులు రోడ్డు మార్జిన్‌లో ప్రయాణించాల్సి వస్తున్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ రహదారిపై దృష్టి సారించి కనీసం ప్యాచ్ వర్కయినా చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

భవిష్యత్తు తరాలకు ఆదర్శం అనపర్తి ప్రెస్‌క్లబ్

విశాలాంధ్ర - అనపర్తి : సమాజంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి వెలికి తీయవలసిన బాధ్యత పాత్రికేయులపై ఉందని, నీతి నిజాయితీగా వృత్తి ధర్మాన్ని నిర్వహించే పాత్రికేయునికి సమాజంలో అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానం దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం స్థానిక గంగిరెడ్డి నర్సింగ్

హోమ్ ఆవరణలో అనపర్తి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే సత్తిని మర్యాదపూర్వకంగా కలవగా సభ్యులను అభినందించి అధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి (విశాలాంధ్ర), సెక్రటరీ కర్రి నాగేశ్వర్ రెడ్డికి శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండేళ్లుగా అనపర్తి ప్రెస్ క్లబ్ బృందం నిస్వార్ధంగా వార్తలు అందిస్తూ భవిష్యత్తు తరాలకు ఆద ర్శంగా నిలవడం అభినందనీయమని అన్నారు. నూతన కార్యవర్గాన్ని అభినం దించిన వారిలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), వైసిపి పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణా రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి (పొలమూరు) మాజీ జెడ్పిటిసి కర్రి ధర్మారెడ్డి (దొరబాబు), వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ పులగం బుల్లి రెడ్డి, వైసిపి జిల్లా వాణిజ్య అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

డంపింగ్ ట్రాక్టర్స్‌ను అడ్డుకున్న స్థానికులు

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక నల్లకాల్వ చిన వంతెన సమీపంలో గత కొంతకాలంగా పంచాయతీకి చెందిన ట్రాక్టర్లతో చెత్తను డంపింగ్ చేయడం వలన ఆరోగ్య రీత్యా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం డంపింగ్ చేస్తూ తిరుగుతున్న ట్రాక్టర్లను రైతులు, గ్రామస్తులు ఏకమై

నిలిపివేశారు. డంపింగ్ చేయడమే కాకుండా చెత్తకు నిప్పు పెట్టడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన రావడంతోపాటు అనేక వ్యాధులు వ్యాపించి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్ ఊరికి దూరంగా వేరే ప్రాంతం లో చేసేలా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతం ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

భారీగా రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర -కొవ్వూరు : విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, పౌర సరఫరాల శాఖ, కొవ్వూరు అధికారులు చేసిన తనిఖీలలో దేవరపల్లి మండలం వైపు నుండి వస్తున్న అశోక్ లేలాండ్ (బడా దోస్త్) వాహనం ఆపగా , అందులో రవాణా చేస్తున్న 3200 కేజీల రేషన్ బియ్యం కనుగొన్నారు. సదరు బియ్యానికి సంబంధించి ఎటువంటి రికార్డులు తన వద్ద లేదని వాహనం డ్రైవర్, యజమాని కోరసిక విజయ తెలిపారు. డ్రైవర్ స్వగ్రామం పిఠాపురం మండలం భోగాపురం.

బియ్యం కృష్ణాజిల్లా తిరువూరు మండలం నుండి కాకినాడకు తీసుకువెళుతుండగా అధికారుల తనిఖీలలో పట్టుబడింది. సరకు యజమాని విరవ గ్రామానికి చెందిన దేగల సతీష్ అని అధికారులు తెలిపారు. పట్టుబడిన మొత్తం బియ్యం 68 ప్లాస్టిక్ సంచులలో ఉండి మొత్తం బరువు 3,200 కేజీలు ఉన్నాయన్నారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ తాడి శ్రీనివాస రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయ
మేనేజ్మెంట్ డైరెక్టర్‌గా చింత నియామకం

విశాలాంధ్ర - కరప : గుంటూరు నాగార్జున యూనివర్సిటీ మేనేజ్మెంట్ డైరెక్టర్‌గా కరప మండలం పెద్ద కొత్తూరు గ్రామానికి చెందిన చింత ఈశ్వరరావును నియమించారు. ఈ పదవికి సంబంధించిన ఉత్తర్వులు చింత ఈశ్వరరావుకు అందడంతో శనివారం కాకినాడ రూరల్ శాసనసభ్యులు మాజీ మంత్రి కురసాల కన్నబాబును మర్యాదపూర్వకంగా తన క్యాంపు కార్యాలయంలో కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. చింత ఈశ్వరరావు రెండుసార్లు పెద్ద కొత్తూరు గ్రామానికి సర్పంచ్ గా పనిచేశారు. మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులుగాను, ప్రస్తుతం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. పార్టీలో అజాతశత్రువుగా మంచి పేరు సంపాదించారు. ఈ కార్యక్ర మంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, జడ్పిటిసి వై సుబ్బారావు, మారెళ్ళ వెంకటరమణ, సాదే లోహదాస్, పెదకొత్తూరు సర్పంచ్ చింతా నాగలక్ష్మి బుజ్జి, చీకాల సుబ్బారావు, కాదా వెంకటేశ్వరరావు, గగరెన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

NOTICE
Before the Hon'ble Andhra Pradesh State Commission at Vijayawada
F.A.No.125 of 2023

Between
M/s. Kolors Healthcare Pvt. Ltd.,
....Appellant/Opposite Party
AND
1. Mrs. Malireddy Prema Kumari,
2. Ms. Malireddy Sravani, and
3. Mr. Katta Raja Babu,
R/o. K202, 2nd Floor, SB Raju Constructions, Opp. Lenora Dental College, Rajanagaram.
- Respondents/Complainants.

Please take notice that **M/s. Kolors Healthcare India Pvt. Ltd.,** file appeal against the Respondents/Complainants 1 to 3 before the Andhra Pradesh State Commission and the matter has come up on **14-07-2023** and on the said date the Hon'ble Commission has permit us to issue a Paper Publication to the Respondents/Complainants **1 to 3** to all of you. Please take the notice that the case is coming on **25-08-2023** for your appearance. You all are hereby called upon to appear by persona or Counsel on the said date or else the matter will be decided in your absence.

// by order of the Hon'ble court//

P.Yasasvi, Advocate
503, Vamsee Estates, Opp. Big Bazar,
Above Canara Bank,
Ameerpet, Hyderabad-500016.
Ph: 6309249555

ఎన్నికల విధానంపై అవగాహన

విశాలాంధ్ర - తాళ్లపూడి : ఆర్డీవో, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మల్లిబాబు, సహాయ ఎలెక్ట్రోరల్ అధికారి రాధిక ఆదేశాల మేరకు తుపాకుల గూడెం వద్ద గోపవరం రోడ్డులో 100 పైగా వర్కర్స్ పని చేస్తున్న టాగోర్ కెమికల్ ఫ్యాక్టరీ లో ఎన్నికల విధానం ఆవశ్యకత యువత గా మనం చేయవలసిన పని అనే అంశాలను వర్కర్స్ కి సూపర్

వైజర్ జోడాల వెంకటేశ్వర రావు అవగాహన కార్యక్రమంలో వివరించారు.రానున్న సార్వత్రిక ఎన్నికల కొరకు మీ ఇంటికి వచ్చే బూత్ లెవెల్ అధికారిని అడిగి తెలుసు కోవాలని మీ ఓటరు కార్డులో తప్పులు ఉంటే సరిచేసుకోవడానికి, ఒక చోట నుండి వేరొక చోటుకు ఓటు మార్చుకోవచ్చు అని 80 సంవత్సరాలు దాటిన వారు మీ వయస్సును కూడా నమోదు చేసుకుంటే దివ్యాంగులకు రానున్న ఎన్నికల సమయం లో ఇంటి నుండే ఓటు వేసే అవకాశం ప్రభుత్వం ఇచ్చే అవకాశం పరిశీలన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ హెచ్ ఆర్ వెంకట్, శ్రీలక్ష్మి, వర్కర్స్ పాల్గొన్నారు.

మహాశక్తితో మహిళల భవిష్యత్తుకు బంగారు బాట

విశాలాంధ్ర-తణుకు: మహాశక్తి పథకాల ద్వారా మహిళల భవిష్యత్తుకు బంగారు బాట ఏర్పడుతుందని మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా మహిళల కోసం టీడీపీ హామీ ఇచ్చిన 'మహాశక్తి' పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే

కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని తణుకు మండలం మండపాక గ్రామంలో ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు మహానాడు వేదికగా ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో స్త్రీలకు ప్రాముఖ్యతను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మినీ మేనిఫెస్టోని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లే విధంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి ఆత్మకూరు బాల త్రిపురసుందరి, మాజీ ఎంపీటీసీ చలుమురి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సేంద్రీయ ఎరువుల పంపిణీ

విశాలాంధ్ర-వీరవాసరం: ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ఆహారాన్ని తినడం వల్ల మన ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని జిల్లా కోఆర్డినేటర్ అరుణకుమారి అన్నారు. మండలం లోని నౌడూరు రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు సీడ్ 2 సీడ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాండం తొలుచు పురుగును నివారించడానికి రైతులు

తమ పొలాల్లో లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవాలని సూచించారు. కోడిగుడ్డు నిమ్మరసం పంట ఎదుగుదలకు పని చేస్తుందని చెప్పారు. వేప పిండి కషాయం పంటను నాశనం చేసే గుడ్డు ముద్దలను నాశనం చేస్తుందన్నారు. వరిలో ప్రధానంగా వచ్చే తెగుళ్లు పురుగుల నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ స్వామి, మండల ఇన్‌చార్జిలు దేవి నాగరాజు, రవికుమార్, వినోద్ కుమార్, దుర్గారావు, ఐసిఆర్పి అంబేద్కర్, నాగరాజు, నవీన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఎల్.ఆర్ పేట మాంటిస్సోరిలో రోబోటిక్స్ వర్క్ షాపు

విశాలాంధ్ర-పాలకొల్లు: పాలకొల్లు పట్టణంలోని లజపతిరాయ్ పేట, మాంటి స్సోరి స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైన్సు పట్ల అవగాహన, మేధో శక్తిని పెంపొందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ వంటి అంశాలపై మూడు రోజులు పాటు పూర్తిస్థాయి వర్క్ షాపు నిర్వహించారు. శనివారం ఈ విషయంపై అకడమిక్ డైరెక్టర్ కెవి కృష్ణవర్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ వారి సౌజన్యంతో, విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో రోబోట్లు పనిచేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించామన్నారు. విద్యార్థులకు మదర్ బోర్డ్స్, అత్యవసర రిమోట్ సెన్సార్ కిట్స్

వంటివి అందజేసి స్వయంగా వస్తువులను తయారు చేసే విధంగా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్ ఎస్.పి.ఎస్ ప్రకాష్ రావు తెలియజేశారు. విద్యార్థులకు సైన్స్ అంశాల పట్ల సమాజంలో ఆధునికంగా అభివృద్ధి చెందుతున్న, సాంకేతి విజ్ఞానం పట్ల అవగాహన, శిక్షణ, పరిజ్ఞానం అందించడం ద్వారా భవిష్యత్తులో వారు సరైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని కృష్ణ వర్మ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బోట్ లివ్ సంస్థ ప్రతినిధులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మోరంపూడి మహితకు చిరుసత్కారం

విశాలాంధ్ర-చాట్రాయి: మోరంపూడి మహిత జడ్జిగా ఎంపిక కావడం చాట్రాయి మండలానికే గర్వకారణం అని సామాజిక చైతన్య వేదిక ఆర్గనైజర్ ఇవి శ్రీనివాసరావు కొనియాడారు. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు నూతనంగా 20మంది న్యాయమూర్తులను ఎంపిక చేయగా

వారిలో చాట్రాయి మండలం చనుబండ పంచాయతీ సూరంపాలెం గ్రామానికి మోరంపూడి పూర్ణచంద్రరావు రెండవ కుమార్తె మహిత ఎంపికయ్యారు. ఈసందర్భంగా శనివారం వారు సూరంపాలెం వీరాంజనేయ స్వామి ఆలయం లో పూజలు నిర్వహించారు.అనంతరం సామాజిక చైతన్య వేదిక ఆర్గనైజర్ ఇవి శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొమ్ము ఆనందంలు చిరుసత్కారం చేసారు. వైసిపి నాయకులు ములగలపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగదీష్‌కు అంబేద్కర్ యూత్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : జీలుగుమిల్లి అంబేద్కర్ యూత్ సభ్యుడు గుడెల్లి జగదీష్ కు అంబేద్కర్ యూత్ తరఫున 40 వేల రూపాయలు, జగదాంబ ట్రాలీ ఆటో యూనియన్ తరపున 4500 రూపాయలు శనివారం బొర్రంపాలెం లో యూత్ సభ్యులు అందజేశారు. జగదీష్ కి జూన్ 30న ప్రమాదంలో రెండు కాళ్లు విరిగాయి. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది తల్లిదండ్రులు లేకపోవడంతో బొర్రంపాలెంలో మేనమామ ఇంటి వద్ద ఉన్నాడు. మానవత్వంతో అంబేద్కర్ యూత్ సభ్యులు ఆటో యూనియన్ సభ్యులు

కలిసి జగదీష్‌కు తమ వంతు ఆర్థిక సహాయం చేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు తలారి సతీష్ జాయింట్ సెక్రెటరీ లింగాల నాగేంద్ర క్యాషియర్ పెప్పర్తి దుర్గాప్రసాద్ సభ్యులు ధారా మనోజ్ గడ్డం జనార్ధన్ ఉన్నారు.

విద్యతో పాటు నైతిక విలువలను అభ్యసించాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : విద్యార్థులు విద్యతోపాటు నైతిక విలువలను కూడా అభ్యసించాలని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ జి. వి. ఆర్.ప్రసాదరాజు అన్నారు.

శనివారం వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుక ఘనంగా నిర్వహించారు. ఆయన చేతులమీదుగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వైస్ ఛాన్సలర్ జివిఆర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ మెకానికల్, సాఫ్ట్వేర్, సివిల్,

ఎలక్ట్రానిక్స్ లాంటి ఇంజినీరింగ్ డిగ్రీలు పూర్తిచేసిన విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు సాధించడంతోపాటు సమాజ అభివృద్ధికి ఉపయోగపడే నైతిక విలువలను కూడా అభ్యసించాలని సూచించారు. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా సాంకేతిక అభివృద్ధిని అనుసంధానం చేస్తూ విశ్వ విద్యాలయం ద్వారా త్వరలో నూతన కోర్సులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కళాశాల గౌరవ అధ్యక్షులు ఓవీ గోయెంకా మాట్లాడుతూ విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకరరావు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది, పాల్గొన్నారు.

నిబంధనల మేరకే ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ జరగాలి

జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

విశాలాంధ్ర -భీమవరం: ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, ఎవరికీ విధేయులుగా ఉండరాదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి బిఎల్‌ఓలను ఆదేశించారు. శని వారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టరేట్ పి.ప్రశాంతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డితో కలసి ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024లో భాగంగా ఇంటింటి సర్వే పై ఎఈఆర్వోలు, బిఎల్‌వోలు, తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో తమ పేర్లు తొలగించారని ఎవ్వరు కూడా ఎలాంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా చేయాలన్నారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024లో భాగంగా ఇంటింటి సర్వే పై బిఎల్‌ఓలు, నియోజకవర్గ, మండలాల ప్రత్యేక అధికారులు ఈనెల 21 లోగా ఇంటింటా సర్వే నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఇంటింటా సర్వే కి బిఎల్వోలతోపాటుగా బిఎల్ఏలు మాత్రమే వెళ్లాలన్నారు. ఏ ఇతర ఒక్కరిని తీసుకెళ్లడానికి వీలులేదన్నారు. నియోజకవర్గ, మండలాల ప్రత్యేక అధికారులు ప్రతిరోజు నాలుగు లేదా 5 పోలింగ్ కేంద్రాల పరిధిలోని బిఎల్వోలతో కలిసి పరిశీలించాలన్నారు. పోలింగ్ స్టేషన్ పరిధిలోని గృహాలను పరిశీలించారు. ఎంత మందిని కొత్త ఓటర్లను చేర్చారు, ఎంతమంది ఓటర్లను డిలీట్ చేశారు. ఎంత మంది ఓటర్లు ట్రాన్స్ఫర్ చేసుకున్నారు, 80 సంవత్సరములు పైబడిన ఓటర్లు ఎంత మంది ఉన్నారు. ఒకే కుటుంబంలో 10 ఓట్లు ఉన్న గృహాలకు బి ఎల్ వో లు సర్వేకి వెళ్తున్నారా, లేదా అని, బిఎల్ ఏ లు సర్వేకి వస్తున్నారా లేదాని వివరాలను ప్రతిరోజు యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, డిఆర్‌ఓ కె.కృష్ణవేణి, ఆర్డీవో దాసిరాజు, ఏఈఆర్వోలు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యతేజకు ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర-భీమవరం: నరసాపురం సబ్ కలెక్టరు గా కొద్దిరోజులు పనిచేసి మంచి అధికారిగా గుర్తింపు పొందిన యం. సూర్య తేజ అభినంద నీయుడు అని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో నరసాపురం సబ్ కలెక్టరు యం సూర్యతేజ పదోన్నతి, బదిలీ పై ఏలూరు జిల్లా కోటరామచంద్రపురం ఐటిడిఎ పివో గా వెళ్ళిన సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు, జిల్లా వివిధ శాఖల అధికారులతో కలసి యం. సూర్య తేజ దంపతులను ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ ఏలూరు జిల్లా కుక్కునూరు పర్యటనలో గిరిజనులతో మాట్లాడుతూ ఆర్ అండ్ఆర్ ప్యాకేజీ అమలు, గిజనులకు అభివృద్ధి , సంక్షేమ పథకాలు చేరాలని మీకు మన తెలుగు అబ్బాయి ఐఏయస్ చదివిన యం సూర్యతేజ ను మీకు అధికారిగా పంపుతున్నానని ముఖ్య మంత్రి అన్నారని ఇంతకంటే ఏమి కావాలని జిల్లా కలెక్టరు అన్నారు. పది నెలలపాటు నరసాపురం సబ్ కలెక్టరుగా పని చేస్తూ,కొత్తగా ఏర్పడిన తాడేపల్లి గూడెం రెవిన్యూ డివిజన్ ఇన్చార్జి సబ్ కలెక్టరుగా,కొన్ని రోజులు ఇంచార్జి జిల్లా జాయింటు కలెక్టరు గా పనిచేసి ఎంతో పేరు తీసుకు వచ్చారని ఆమె అన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ కే కృష్ణవేణి, ఆర్డీవో దాసిరాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర - శంఖవరం : గెలుపే లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేయాలని ప్రత్తిపాడు ఏఎంసి మాజీ డైరెక్టర్ పోలం చిన్నా తెలిపారు. శనివారం శంఖవరం మండలం మండపం గ్రామంలో మాట్లాడారు. అనంతరం కార్యకర్తలందరూ బయలుదేరి ప్రత్తిపాడు మండలంలో గల చిన శంకర్ల పూడి గ్రామంలో ఉన్న తెదేపా ప్రతిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల రాజా సత్యప్రభను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈనెల 14వ తేదీన దివంగత నేత వరుపుల రాజా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొలగాని రాజ్ కుమార్, నక్కా నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్య అన్నదాన పథకానికి లక్ష విరాళం

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన నిత్య అన్నదాన పథకానికి రాజమండ్రికి చెందిన జె రామారావు, వాణీ దంపతులు రూ.1,00,000 లనుస్వామి అన్నదాన ట్రస్ట్‌కు విరాళంగా అందజేసినట్లు దేవస్థాన కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ తెలిపారు. చక్కాచక్రధరావు పిఠాపురం వాస్తవ్యులు రూ.12,000, నిత్య అన్నదానమునకు విరాళంగా ఇచ్చారు.

పాత పెన్షన్ అమలు చేయాల్సిందే

విశాలాంధ్ర - తాళ్లపూడి : పాత పెన్షన్ పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్ తో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శనివారం రాజమహేంద్రవరం

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో ఏపీటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు దున్నా దుర్గారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 5వేల కోట్ల పి ఆర్ సి బకాయిలు ఇప్పటికీ విడుదల చేయక పోవడం దారుణమన్నారు. వ్యవసాయ విధ్వంసకరమైన 117 జీ ఓ వలన అనేక ఉపాధ్యాయ పోస్టులు రద్దు కావడమే కాకుండా ప్రాథమిక పాఠశాలలు కనుమరుగవ్వడం ఖాయమన్నారు. ఊరి బడిని కాపాడు కోవడానికి ఉద్యమమే మార్గమన్నారు. రాబోయే కాలమంతా ఉద్యమ కాలమే అన్నారు.

నబీన సాహెబ్ కుటుంబానికి టీడీపీ పరామర్శ

విశాలాంధ్ర - గోపాలపురం : మండలంలోని బీములు గ్రామానికి చెందిన షేక్ నబీన సాహెబ్ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందిన సంఘ టనపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం

నియోజకవర్గ ఇన్చార్జి మద్దిపాటి వెంకటరాజు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. నబీన సాహెబ్ మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడొద్దు అని భరోసా ఇచ్చారు. మృతుని యొక్క కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈయన వెంట తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, బీమోలు మాజీ సర్పంచ్ గంద్రోతు శ్రీనివాసరావు, గోపాలపురం మాజీ ఎంపీటీసీ కూనపాము ప్రసాద్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అప్పారావు, దుర్గారావు, గంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి మానవతా సంస్థ వారోత్సవాలు

విశాలాంధ్ర-దేవరపల్లి :దేవరపల్లి మండల మానవతా సంస్థకు శాంతి రథం కొనుగోలు చేయటానికి తీర్మానిం చారు. దేవరపల్లి మండల మానవతా సంస్థ కార్యవర్గ సమావేశం కేశిరాజు సీతారామయ్య

స్వగృహం వద్ద మండల అధ్యక్షుడు ఈడుపుగంటి నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో సంస్థకు శాంతి రథం కొనుగోలుకు నిర్ణయించారు. ముఖ్యంగా శాంతి రథం ఏర్పాటు చేయటానికి ముందుకు వచ్చిన వారి పేరు పెడతామని నిర్ణయించారు. శాంతి రథం కొనుగోలు చేయటానికి ఏడు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని సంస్థ అధ్యక్షుడు ఈడుపుగంటి నాగేశ్వరరావు తెలిపారు. ఫ్రీజర్లు నిర్వహణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో సమావేశంలో చర్చించారు. సెప్టెంబర్‌లో దేవరపల్లిలో మానతా సంస్థ తరపున ఉచిత వైద్య సేవ ఏర్పాటు చేయటానికి ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఆగస్టు 18 నుండి వారం రోజులపాటు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు ఈడుపుగంటి నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ సమావేశంలో మానతా సంస్థ కార్యవర్గ సభ్యులు బల్ల సూర్యచక్రం, కేశిరాజు రాజకుమార్, బండి సూర్యప్రకాశరావు, కురిసేటి రామరాజు, తీగల బలరామయ్య, కూచిపూడి సత్యనారాయణ, పప్పు వెంకట రామారావు, తీగల లక్ష్మీనారాయణ, దుద్దుకూరు, గౌరీపట్నం గ్రామాల నుండి మానవతా సంస్థ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పాలంగిలో మహాశక్తిపై అవగాహన

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో 'భవిష్యత్తుకు గ్యారెంటీ లో భాగంగా మహిళల కోసం టీడీపీ హామీ ఇచ్చిన 'మహాశక్తి' పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం శనివారం

మండలంలోని పాలంగి లో ఘనంగా నిర్వహించారు. నిడదవోలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్ ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, ఉండ్రాజ వరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, క్లస్టర్ ఇన్ ఛార్జ్ ముళ్ళపూడి పాండురంగ, ఈడుపుగంటి ఉదయ్ కుమార్, గన్నమని నారాయణరావు, నెక్కంటి వర ప్రసాద్, కేతా రామారావు, దిద్దే మధుబాబు, మేళం సంజీవ రావు, నిడదవోలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు , మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

దేశ సేవలో మనమంతా భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - శంఖవరం : దేశ సేవలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు అన్నారు. ఆజాదీకా అమృత్ నా భూమి నా దేశంమహోత్సవాల్లో భాగంగా శనివారం శంఖవరంలో ప్రజలతో కలిసి ఎంపీపీ పర్వత రాజబాబు ప్రతిజ్ఞ చేశారు. మువ్వన్నెల జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. దీనిలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటారు. అనంతరం శంఖవరం పిహెచ్‌సిని పరిశీలించారు. ఆస్పత్రిలో ఉన్న రోగులను వైద్య సేవలు పట్ల ఆరా తీశారు. అందరికీ సకాలంలో వైద్య సేవలను అందించాలని వైద్యాధికారి ఆర్‌వివి సత్యనారాయణకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి

విశాలాంధ్ర - జగ్గంపేట : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం రాజపూడిలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు హారతులు పట్టారు. అనంతరం నెహ్రూ మాట్లాడుతూ స్వర్గీయ అన్న ఎన్టీఆర్ ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ చట్టం చెయ్యడంతో ఆంధ్రప్రదేశ్ మహిళల గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు మహిళలకు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి ఆర్థిక పరిపుష్టి సాధించిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. చట్ట సభల్లో రిజర్వేషన్లు ఇచ్చి వారిని సగర్వంగా తిరిగేలా చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి

విశాలాంధ్ర - ఆలమూరు : గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని, జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి పినపళ్ళ గ్రామ సర్పంచ్ సంగిత సుభాష్ పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం, పినపళ్ళ గ్రామంలో సంగిత సుభాష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటి శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఊరి చెరువుగట్టు ఇరువైపులా మొక్కలను నాటి నీరు పోశారు. అనంతరం వాటిని సంరక్షించే బాధ్యత మనందరి పైన ఉందని సంగిత సుభాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు గట్టు అభివృద్ధికి ఒక ప్రణాళిక సిద్ధం చేశానని తొలుత చెరువును సుందరీకారణంగా తీర్చిదిద్ది గ్రామ ప్రజలకు అవసరమగు వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్కు, మొదలగు అన్ని సౌకర్యాలు సమకూర్చి చెరువు అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా సుభాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ యనమదల రాణి శ్రీనివాస్, ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి రామన్న, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు నామల సుబ్బారావు, కొనగల ధనరాజు నాయుడు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు మద్దతుగా జనసేన

విశాలాంధ్ర - అమలాపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో సిపియస్. మరియు జీఓ నెంబర్ 117లతో పాటు, విద్యా వ్యతిరేక విధానాలపై 12 గంటల నిరసన దీక్ష చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల సమాఖ్యకు జనసేన పార్టీ నాయకులు డియంఆర్ శేఖర్ సూచనల మేరకు అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసుకపట్ల రఘుబాబు మాట్లాడుతూ "ఉపాధ్యాయుల సమస్యల పట్ల జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి పూర్తి స్పష్టత ఉందని, వారి తరఫున పోరాడడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ల సతీష్, అయితాబత్తుల ఉమా మహేశ్వరరావు, కంచిపల్లి అబ్బులు, లింగోలు పండు, ఆర్‌డియస్ ప్రసాద్, బట్టు పండు, కొప్పుల నాగ మానస, పడాల నానాజీ, వాకపల్లి వేంకటేశ్వర రావు, డియస్‌యన్ కుమార్, తిక్కా సరస్వతి, పోలిశెట్టి చిన్ని, పోలిశెట్టి బాబులు, నల్లా వేంకటేశ్వర రావు, అల్లాడ రవి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడి కుటుంబ సభ్యులకు జ్యోతుల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు నగర పంచాయతీకి చెందిన దండు రమణ నిర్మాణంలో ఉన్న భవనంపై పనిచేస్తూ ప్రమాదవశాత్తు జారి సిమెంటురోడ్డుపై పడి తీవ్రగాయాలతో మరణించారు. జనసైనికులు ద్వారా ఈ విషయం తెలుసుకొన్న పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాసు శనివారం గొల్లప్రోలు పట్టణంలోని దండు రమణ ఇంటికి వెళ్ళి వారి కుటుంబసభ్యులను, దండు రమణ తండ్రి అయిన దండు పుల్లయ్య, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దండు రమణకు భార్య, తల్లిదండ్రులు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఈ కుటుంబ సభ్యులకు జ్యోతుల శ్రీనివాసు పరామర్శించిన అనంతరం కొద్ది పాటి నగదు సహాయం అందజేసి, 25 కేజీల బియ్యం, కిరాణా సామాన్లను అందించారు. దండు రమణ రెండవ కుమార్తె ఇంటర్మీడియట్ బైపీసీ చదువుతున్నారని, ఆమెకు భవిష్యత్తులో చదువుకు తగు సహాయసకారాలు అందిస్తానని శ్రీనివాస్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల జనసేన మహిళా అధ్యక్షురాలు వినుకొండ అమ్మాజీ, గొల్లప్రోలు మండలం జనసేన ఉపాధ్యక్షులు గొల్లపల్లి గంగ, దుర్గాడ గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు వెలుగు లక్ష్మణ్, కొసిరెడ్డి నాగేశ్వరరావు, సూర్నీడి సురేష్, జ్యోతుల సీతారాంబాబు, పొలంత్రిమూర్తులు, మణుగుల అర్జున్, మేడిపోయిన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంతే 2023' స్కాలర్‌షిప్ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-కాకినాడ: ప్రతిభను ప్రోత్సహించే దిశగా నగదు బహుమానం తో పాటు నూరు శాతం ఉచిత విద్యను పొందేందుకు అవకాశం కల్పిస్తూ నిర్వహించే ఆంతే 2023 పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఆకాష్ బైజూస్ విద్యాసంస్థలు ప్రకటించాయి. శుక్రవారం కాకినాడ బ్రాంచీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్, బిజినెస్ హెడ్ పి ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీ నారాయణ , బ్రాంచ్ మేనేజర్ ఫణీంద్ర సర్ తదితరులు పాల్గొని ఆంతే 2023 పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆన్లైన్ ఆఫ్ లైన్ విధానంలో నిర్వహించే పోటీ పరీక్షకు దాదాపు 18 లక్షల మంది హాజరవుతారని తెలిపారు. ఆన్లైన్ పరీక్ష రాసేందుకు ఉచితంగా తమ వివరాలు నమోదు చేసుకోవచ్చన్నారు. ఆఫ్ లైన్ లో పరీక్ష రాసే వారు మాత్రం సెంటర్ కి హాజరవ్వడానికి నామమాత్రంగా 100 రూపాయలు చెల్లించాలన్నారు. 9 నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఎవరైనా ఈ శిక్షణ పొందేందుకు నిర్వహించే ఫ్లాగ్ షిప్ నేషనల్ స్కాలర్షిప్ పరీక్షకు హాజరు కావచ్చునన్నారు. అక్టోబర్ 7-15 మధ్య ఆన్లైన్ పరీక్ష ఆఫ్లైన్ పరీక్ష అక్టోబర్ 8వ తేదీ, 15వ తేదీ నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలైన వారు నూరు శాతం వరకు స్కాలర్షిప్ లు పొందే అవకాశం ఉందన్నారు. 700 మంది విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు నగదు పురస్కారాలు అందిస్తామని ఆకాష్ సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్, బిజినెస్ హెడ్ పి ప్రసాద్ తెలిపారు.